క్లుప్తంగా

నేడు డయల్ యువర్ కోనసీమ ఆర్ఎం


ఆర్ఎం నాగేశ్వరరావు

అమలాపురం రూరల్: ఆర్టీసీ డిపోల పరిధిలో ప్రయాణికులకు అందిస్తున్న సేవలపై 20వ తేదీ సోమవారం ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు డయల్ యువర్ రీజినల్ మేనేజర్ నిర్వహిస్తున్నట్లు అంబేద్కర్ కోనసీమ జిల్లా రీజినల్ మేనేజర్ ఆర్వీఎస్ నాగేశ్వరరావు తెలిపారు. అమలాపురం, రాజోలు, రావులపాలెం, రామచంద్రపురం డిపోల పరిధిలో ప్రయాణికులు తమ సలహాలు, సూచనలు, సమస్యలను సెల్‌నెంబర్ 99592 25576 ఫోన్ చేసి తెలియజేయవచ్చునని ఆయన తెలిపారు. అమలాపురం, రాజోలు, రావులపాలెం, రామచంద్రపురం డిపోల పరిధిలోని ప్రయాణికులు ఈ సదవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్ఎం కోరారు.

వరల్డ్ కప్ ఫైనల్.. అభిమానుల సందడి

భారీ స్క్రీన్లపై మ్యాచ్ వీక్షించిన వైనం


కొవ్వూరు 16వ వార్డు ఔరంగాబాద్‌లో బిగ్ స్క్రీన్‌పై క్రికెట్ మ్యాచ్ వీక్షిస్తున్న యువత

కొవ్వూరు: అహ్మదాబాద్ వేదికగా ఆదివారం ఇండియా– ఆస్ట్రేలియా జట్ల మధ్య జరిగిన ప్రపంచ కప్ క్రికెట్ ఫైనల్ మ్యాచ్‌ను క్రికెట్ అభిమానులు భారీ స్క్రీన్‌లు ఏర్పాటు చేసుకుని తిలకించారు. స్థానిక ఔరంగాబాద్ యువకులు భారీ స్క్రీన్ ఏర్పాటు చేసుకుని మ్యాచ్‌ను వీక్షించారు. కొవ్వూరు పట్టణంలోని శ్రీరామా కాలనీలో యువకులు టీవీని రోడ్డుపై పెట్టుకుని టెంట్లు వేసుకుని మ్యాచ్ తిలకించారు. 240 పరుగులకే భారత్ జట్టు ఆలౌట్ కావడంతో తీవ్ర నిరాశకు లోనయ్యారు. భారత్ భారీ స్కోరు సాధిస్తుందని అభిమానులు సంబర పడ్డారు. ఫలితం ప్రతికూలంగా రావడంతో వారు తీవ్ర నిరాశ చెందారు. వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ సందర్భంగా భారీ ఎత్తున బెట్టింగ్‌లు సాగాయి. వరుస విజయాలతో భారత్ దూసుకుపోవడంతో బెట్టింగ్ రాయుళ్లు భారత్ విజయంపై పందెలు కాచి చేతులు కాల్చుకున్నారు.

రత్నగిరికి భక్తుల తాకిడి

- 60 వేల మందికి పైగా రాక
- 5,200 వ్రతాలు, రూ.60 లక్షల ఆదాయం


నిత్యకల్యాణ మండపంలో స్వామివారి వ్రతాలాచరిస్తున్న భక్తులు

అన్నవరం: కార్తిక మాస తొలి ఆదివారం సందర్భంగా రత్నగిరి సత్యదేవుని సన్నిధికి వేలాదిగా భక్తులు తరలి వచ్చారు. ఆదివారం సెలవుదినం కావడం, ఉదయం 7–30 గంటల నుంచి సప్తమి పర్వదినం రావడంతో ఈ రద్దీ ఏర్పడింది. భక్తుల రాకతో దేవస్థానం ఘాట్‌రోడ్లు, పార్కింగ్ ప్రదేశాలు కిక్కిరిసి ట్రాఫిక్ స్తంభించింది. సత్యదేవుని ఆలయం, వ్రత మండపాలు, ఆలయ ప్రాంగణం, ఎక్కడ చూసినా భక్తజనమే దర్శనమిచ్చారు. సుమారు 60 వేల మంది భక్తులు సత్యదేవుని దర్శించారని అధికారులు అంచనా వేశారు. సత్యదేవుని వ్రతాలు సాయంత్రం ఐదు గంటల సమయానికి సుమారు 5,200 జరిగాయి. అన్ని విభాగాల ద్వారా దేవస్థానానికి రూ.60 లక్షలు ఆదాయం వచ్చినట్లు అధికార్లు తెలిపారు. దేవస్థానం చైర్మన్ ఐవీ రోహిత్, ఈఓ రామచంద్రమోహన్ దేవస్థానంలో పలు విభాగాలు సందర్శించి ఏర్పాట్లు పర్యవేక్షించారు. కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సీసీ టీవీలలో భక్తుల రద్దీ దృశ్యాలను పరిశీలించిన ఈఓ సిబ్బందికి తగిన ఆదేశాలిచ్చారు.

తెల్లవారుజాము ఒంటి గంట నుంచి వ్రతాలు, దర్శనాలు

శనివారం రాత్రికే సుమారు పది వేల మంది భక్తులు రత్నగిరికి చేరుకోవడంతో ఆలయాన్ని ఆదివారం తెల్లవారుజామున నాలుగు గంటలకు తెరిచి వ్రతాలు ప్రారంభించి, స్వామివారి దర్శనానికి భక్తులను అనుమతించారు. అప్పటి నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు రద్దీ కొనసాగింది. స్వామివారి వ్రతమండపాలు, నిత్య కల్యాణ మండపం, పాత కల్యాణ మండపాలు, వ్రతాలు ఆచరించే భక్తులతో నిండిపోయాయి. దీంతో స్వామివారి నిత్య కల్యాణమండపం, పాత కల్యాణ మండపంలోనూ నిర్వహించారు. స్వామివారిని దర్శించిన భక్తులు సప్త గోకులంలో గోవులకు ప్రదక్షిణ చేశారు. తూర్పు రాజగోపురం ఎదురుగా ఉన్న రావిచెట్టు వద్ద జ్యోతులు వెలిగించి పూజలు చేశారు.


దర్శనం క్యూ కంపార్ట్‌మెంట్‌లో వేచి యున్న భక్తులు


కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సీసీ టీవీలలో భక్తుల రద్దీని పరిశీలిస్తున్న, చైర్మన్ రోహిత్, ఈఓ

నేడు కూడా తీవ్ర రద్దీ!

కార్తిక సోమవారం పర్వదినం సందర్భంగా రత్నగిరిపై తీవ్ర రద్దీ నెల కొనే అవకాశం ఉంది. సుమారు 80 వేలకు పైగా భక్తులు స్వామివారి ఆలయానికి వచ్చే అవకాశం ఉంది. దీంతో తెల్లవారుజామున ఒంటి గంటకే స్వామివారి వ్రతాలు ప్రారంభిస్తారు. స్వామివారి దర్శనాలు తెల్లవారుజామున మూడు గంటల నుంచి ప్రారంభిస్తారని అధికారులు తెలిపారు.

సుమారు పది వేల మంది భక్తులకు పులిహోర దధ్యోజనం పంపిణీ చేశారు. సుమారు 60 వేల ప్రసాదం ప్యాకెట్లు విక్రయించారు. వ్రతాల ద్వారా రూ.30 లక్షలు, ప్రసాదం విక్రయాల ద్వారా రూ.12 లక్షలు ఆదాయం రాగా, మిగిలిన విభాగాల ద్వారా రూ.20 లక్షల ఆదాయం వచ్చిందని అంచనా వేశారు.

క్యూ లైన్లు కంపార్ట్‌మెంట్లలో తోపులాట, తొక్కిసలాట, భక్తుల ఆగ్రహం

నూతనంగా నిర్మించిన క్యూ లైన్ కంపార్ట్‌మెంట్లలో భక్తులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. వాటిలో మంచినీటితో సహా సరైన వసతులు లేకపోవడం, ఎక్కువ సేపు వేచి ఉండాల్సి రావడంతో భక్తుల ఆగ్రహం కట్టలు తెంచుకుంది. దేవస్థానం అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఉదయం 11.30 నుంచి ఒంటి గంట వరకు ఈ పరిస్థితి నెలకొంది. దీంతో అంతరాలయ దర్శనాన్ని కొంత సేపు నిలిపివేసి భక్తులకు బయట నుంచే దర్శనానికి అనుమతించారు.

ఘనంగా సహకార వారోత్సవాలు

నిడదవోలు రూరల్: నిడదవోలు తాటిబెల్లం ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆదివారం సహకార వారోత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఫెడరేషన్ అధ్యక్షుడు బొల్లా ముసలయ్య గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కొవ్వూరు డివిజన్ సహకార అధికారి కె.సుబ్బారావు సహకార సప్తవర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సహకార శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్ వి.శ్రీనివాస్, సూపర్‌వైజర్ పి.శశికాంత్, సెక్రటరీ బీవీఎస్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

మహేంద్ర కుటుంబానికి మాజీ మంత్రుల పరామర్శ

కొవ్వూరు: ఆత్మహత్యకు పాల్పడిన మండలంలోని దొమ్మేరుకు చెందిన బొంత మహేంద్ర కుటుంబాన్ని ఆదివారం టీడీపీకి చెందిన మాజీ మంత్రులు కేఎస్ జవహర్, నక్కా ఆనందబాబు, పీతల సుజాత పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనందబాబు మాట్లాడుతూ మహేంద్ర మృతిపై ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా ఆరు నెలల్లోగా విచారణ జరిపి, నిందితులను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. సీఐడీకి బదులు సీబీఐతో విచారణ చేయించాలని కోరారు. మృతుడి కుటుంబానికి ఐదెకరాల పొలం ఇవ్వాలన్నారు. పీతల సుజాత మాట్లాడుతూ చంద్రబాబు, లోకేష్‌ల సూచనల మేరకు మహేంద్ర కుటుంబ సభ్యులను పరామర్శించడానికి వచ్చామన్నారు.జవహర్ మాట్లాడుతూ మహేంద్ర ఏలూరు సమీపంలోనే చనిపోతే విజయవాడ ఆసుపత్రికి ఎందుకు తీసుకెళ్లాల్సి వచ్చిందన్నారు. పోలీసులు మృతదేహాన్ని ఆసుపత్రులకు తిప్పారని ఆరోపించారు.

జవహర్ గారూ! శవ రాజకీయాలు మానండి

- తాళ్లపూడి ఎంపీపీ జొన్నకూటి పోశిరాజు
- మంత్రిపై అనుచిత వ్యాఖ్యలకు ఖండన


తాళ్లపూడిలో మాజీ మంత్రి జవహర్ వ్యాఖ్యలను ఖండిస్తున్న వైఎస్సార్ సీపీ ఎస్సీ నాయకులు

తాళ్లపూడి: కొవ్వూరు మండలం దొమ్మేరులో జరిగిన బొంతా మహేంద్ర మృతిని అడ్డుపెట్టుకుని ప్రతిపక్షాలు శవ రాజకీయాలు చేయడం తగదంటూ ఎంపీపీ జొన్నకూటి పోశిరాజు ఖండించారు. నిరంతరం ప్రజల్లో ఉంటున్న హోం మంత్రి తానేటి వనితపై టీడీపీకి చెందిన మాజీ మంత్రి జవహర్ చేసిన వ్యాఖ్యలను తప్పుబట్టారు. తాళ్లపూడిలో ఆదివారం మండలానికి చెందిన వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ నాయకులతో పోసిరాజు సమావేశం నిర్వహించారు. మహేంద్ర మృతికి ఈ సమావేశం తీవ్ర సంతాపం తెలిపింది. ఈ సందర్భంగా ఎంపీపీ పోసిరాజు మాట్లాడుతూ కేఎస్ జవహర్ వ్యాఖ్యలను ఖండించారు. దళితుడైన మృతుని కుటుంబానికి అండగా నిలవాల్సింది పోయి, ఎస్సీ మహిళ అయిన హోం మంత్రి వనితకు టార్గెట్ చేస్తూ మాట్లాడడం తగదన్నారు. జవహర్ మంత్రిగా ఉన్నపుడు ఇదే కొవ్వూరు మండలంలో ఎన్నో హత్యలు జరిగాయని, అప్పటి మంత్రిగా వాటన్నింటికీ జవహర్ సమాధానం చెప్పగలరా? అని పోశిరాజు ప్రశ్నించారు. తన క్యాంప్ కార్యాలయానికి రప్పించి నాయకులను కొట్టిన ఘటనలను జవహర్ మరచిపోయారా? అని ప్రశ్నించారు. ఉపాధ్యాయుడిగా, మంత్రిగా పనిచేసిన జవహర్ హోం మంత్రి వనితను ఏక వచనంతో సంభోదించటాన్ని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఎస్సీ సెల్ కన్వీనర్ యాళ్ల బాబూరావు అభ్యంతరం తెలిపారు. సమావేశంలో గజ్జరం సర్పంచ్ గండి రాంబాబు, ఆ పార్టీ ఎస్సీ నాయకులు సిర్రా గంగారావు, పిట్టా శ్రీనివాస్, నూతంగి సురేష్, వరిగెటి అశోక్, ప్రకాష్, న్యాయవాది నందా, కొల్లి దుర్గారావు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

అనుచిత వ్యాఖ్యలు చాలించు

కొవ్వూరు: దళిత యువకుడు బొంత మహేంద్ర మృతిని అడ్డుపెట్టుకుని మాజీ మంత్రి కేఎస్ జవహర్ రాష్ట్ర హోం మంత్రి తానేటి వనితపై అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని వైఎస్సార్ సీపీ నేత, స్థానిక ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు వరిగేటి సుధాకర్ సూచించారు. కొవ్వూరులో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. టీడీపీ హయాంలో మంత్రిగా ఉన్న జవహర్ అన్నదేవరపేటలో టీడీపీ ఫ్లెక్సీలు చించివేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టించిన విషయం మరిచిపోయారా? అని ప్రశ్నించారు. జవహర్ ఎమ్మెల్యేగా ఉన్నపుడు కొవ్వూరు నియోజకవర్గంలో జరిగిన హత్యలు, చాగల్లులో చోటుచేసుకున్న గొడవలు, పార్టీ నాయకులపై బనాయించిన కేసులపై చర్చకు సిద్ధమా అని జవహర్‌ను ప్రశ్నించారు. హోం మంత్రిపై లేనిపోని ఆరోపణలు చేయడం మానుకోకపోతే తగిన గుణపాఠం చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు.

యూటీఎఫ్ నగర కౌన్సిల్ ఎన్నిక


యూటీఎఫ్ నగర కౌన్సిల్‌లో ఎన్నికైన నూతన కార్యవర్గం

కంబాలచెరువు: యూటీఎఫ్ రాజమహేంద్రవరం నగర శాఖ కౌన్సిల్ సమావేశం కామ్రేడ్ ముత్తారావు యూటీఎఫ్ హోంలో ఆదివారం జరిగింది. కార్యక్రమాన్ని ఎస్.రవిబాబు ప్రారంభించి మాట్లాడుతూ సంవత్సర కాలంగా యూటీఎఫ్ నగర శాఖ ఉపాధ్యాయుల కోసం చేసిన కృషిని వివరించారు. యూటీఎఫ్ విద్యావ్యవస్థ పటిష్టతకు చేస్తున్న కృషి, ఉపాధ్యాయులపై ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను వివరించారు. అనంతరం ప్రభుత్వం పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, జీవో నంబర్ 117 రద్దు చేయాలని, మున్సిపల్ ఉపాధ్యాయులకు సరీస్ రూల్స్ విడుదల చేయాలని, పీఎఫ్ సమస్య, మెడికల్ రీయంబర్స్‌మెంట్ సమస్యలు పరిష్కరించాలని పలు తీర్మానాలను కౌన్సిల్ ఆమోదించింది. ఈ సందర్భంగా నిర్వహించిన నగర కౌన్సిల్ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు వ్యవహరించారు. నగరశాఖ కౌన్సిల్ సభ్యులు నగర శాఖ నాయకత్వాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా వి.కృష్ణమోహన్, అధ్యక్షుడిగా జీవీవీ అప్పారావు, సహాధ్యక్షులుగా ఎం.నరేష్, జేడీ సుహాసిని, ప్రధాన కార్యదర్శిగా జేవీవీ.సుబ్బారావు, కోశాధికారిగా ఎస్.తేజ విజయ్‌కుమార్, ఆడిటర్‌గా సీహెచ్‌వీ గంగాధరరావు ఎన్నికయ్యారు.

నేటి నుంచి 'ఆడుదాం ఆంధ్ర'కు రిజిస్ట్రేషన్ ప్రారంభం

ప్రకాశం నగర్: యువతలో క్రీడా స్ఫూర్తిని పెంచేందుకు ప్రభుత్వం 'ఆడుదాం ఆంధ్ర' అనే పేరుతో ఆటల పోటీలను నిర్వహిస్తోందని నగరపాలక సంస్థ కమిషనర్ కె.దినేష్ కుమార్, అర్బన్ రేంజ్ డి.ఐ .బి.దిలీప్ కుమార్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలకు ఆదివారం నుంచి ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ ప్రారంభమవుతుందన్నారు. 15ఏళ్లు నిండిన వారు అర్హులని, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది అనర్హులని తెలిపారు. కబడ్డీ, ఖోఖో, బ్యాట్మింటన్, వాలీబాల్, క్రికెట్ ఆటల్లో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గ్రామ స్థాయిలో డిసెంబర్ 15వ తేదీ నుంచి 20వ తేదీ వరకూ, మండల స్థాయిలో డిసెంబరు 21వ తేదీ నుంచి జనవరి 4వ తేదీ వరకూ, నియోజకవర్గ స్థాయిలో జనవరి 5వ తేదీ నుంచి జనవరి 10వ తేదీ వరకూ జరుగుతాయన్నారు. జిల్లా స్థాయిలో జనవరి 11వ తేదీ నుంచి 21వ తేదీ వరకు, రాష్ట్ర స్థాయిలో జనవరి 22వ తేదీ నుంచి 26వ తేదీ వరకూ ఈ పోటీలు జరుగుతాయన్నారు. ప్రతి గేమ్‌కి 2 జట్లు ఉండాలని, కబడ్డీ ఒక జట్టుకు 12 మంది, ఖోఖో ఒక జట్టుకు 16 మంది, క్రికెట్ ఒక జట్టుకు 16 మంది, వాలీబాల్ జట్టుకు 12 మంది, బ్యాట్మింటన్ జట్టుకు ఇద్దరు చొప్పున ఉండాలన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్



GOLD FINANCE



■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299 [B-2425]

HEALTH CARE



■ ఆరోగ్యమే మహాభాగ్యం. బి.పి., షుగర్, శారీరక రుగ్మత, ఏ వయస్సు వారికైనా మావద్ద పరిష్కారం లభించును. మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీ+కమీషన్ SD సెంటర్, RJY - 81429 93667 [R-203]



■ రాజమండ్రిలో ప్రైవేట్ కం., ATMs షోరూమ్స్ స్టార్ హోటల్స్ నందు సెక్యూరిటీ గార్డ్స్, సెక్యూ సూపర్ వైజర్స్ కావలెను. జీతం: 10 to 15 వేలు. రూం+భోజనం. రాజ్ సెక్యూరిటీ, దేవిచౌక్, రాజమండ్రి. ✆ : 93922 69969 [R-204]

■ బాలవికాస్ విద్యామందిర్ EM School, దివాన్ చెరువు నందు PRO మరియు, ఇంగ్లీష్ టీచర్స్ కావలెను. సెల్ : 98486 71767 [R-1151374]

■ Opportunity to become business Partner with Kotak Mahindra Group, Pls. Register at Contact : ✆ : 83418 55474 [R-6324]

■ మా సంస్థలో P/F టైం వర్క్ చేయుటకు టెన్త్/ఇంటర్ /డిగ్రీ MBA అభ్యర్థులు 50 మంది కావలెను. గృహిణులు అర్హులే P/T-10K, F/T-22K వర్క్‌ఫ్రంహోమ్ Priyanka ✆ 84639 30673 [B-463]

■ విశ్వతేజ హోమ్స్ & డెవలపర్స్ కంపెనీ (వినుకొండ ఏరియా)లో ఫామ్‌ల్యాండ్స్ అమ్మడానికి సేల్స్ టీం కావలెను. Ph: 9399959555 [H-788215]

■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచైజ్ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్ గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర॥ 9177736926. [M-1221920]

■ కష్టమైనా కాదు. VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు ఆయా, నర్సులు, వంటచేయువారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ:15000- 40000/-, ఫ్రీ రూమ్+భోజనం.Hyd. Ph: 7995365999 [HA-861]

■ స్టార్ హోమ్ కేర్ HYD వృద్ధులకు, పేషెంట్లకు సేవ చేయుటకు బేబీ కేర్ ఇంటి / వంట పనికి స్త్రీ / పు కావలెను. జీతం : 18k -25k, రూం / భోజనం ఉచితం, ఏజెంట్ కమీషన్ కలదు. ఫోన్: 94904 82881, 86398 28228 [V- 797388]

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/– సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 9573633520, 9059633520. [M-1221871]

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు

సాక్షి క్లాసిఫైడ్స్

నాలుగు లైన్లకు రూ. : 400/-
అదనపు లైనుకు రూ. : 90/-
GST 5% Extra

సర్వే నెం.264, ADB రోడ్, రాజానగరం.
ఫోన్స్: 0883-2483010

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

93 కిలోల గంజాయి స్వాధీనం

- వాహనంతో పాటు వ్యక్తిని అదుపులోకి తీసుకున్న పోలీసులు


బొలెరో వాహనాన్ని, గంజాయితో పాటు నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

నల్లజర్ల: ఏజెన్సీ ప్రాంతం నుంచి మహారాష్ట్ర షోలాపూర్‌కు ఎగుమతి అవుతున్న 93 కిలో గంజాయిని ఆదివారం మధ్యాహ్నం అనంతపల్లి టోల్‌ప్లాజా వద్ద నల్లజర్ల పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సీఐ సున్న రాజు కథనం ప్రకారం తమకు వచ్చిన సమాచారం మేరకు ఆదివారం మధ్యాహ్నం వీరవల్లి టోల్‌ప్లాజా వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా బొలెరో వాహనంలో మహారాష్ట్రలోని షోలాపూర్‌కు తరలిస్తున్న గంజాయిని స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. వాహనంతో పాటు సరకు రవాణా చేస్తున్న మహారాష్ట్రకు చెందిన వ్యక్తిని అదుపులోకి తీసుకుని తహసీల్దార్ కిశోర్‌కుమార్ సమక్షంలో కేసు నమోదు చేసినట్టు సీఐ తెలిపారు. దాడిలో ఎస్ఐ నరసింహమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ ప్రధాని ఇందిరకు నివాళి

గోపాలపురం: భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. మండలంలోని కోమటికుంట, వాదాలకుంట, పెద్దగూడెం గ్రామాల్లోని ఇందిర విగ్రహాలకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మట్టపర్తి రామ్మోహన్‌రావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆ పార్టీ నాయకులు దాసరి కుటుంబరావు, కొలూరి రతన్‌రాజు, బాబాజీరావు, పిట్లా రామారావు పాల్గొన్నారు.

చాగల్లు: గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా చాగల్లు శాఖా గ్రంథాలయంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. గ్రంథాలయ అధికారి గద్దే శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగాయి. అలాగే చంద్రవరం గ్రంథాలయంలో విద్యార్థులకు ముగ్గులు, మ్యూజికల్ చైర్స్ పోటీలు నిర్వహించారు.లైబ్రేరియన్ కె.సుమన్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చాగల్లు ప్రధాన కూడలిలో ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు


నిందితుడు, స్వాధీనం చేసుకున్న మద్యం సీసాలతో ఎస్ఈబీ పోలీసులు

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): రాజమహేంద్రవరం సోమాలమ్మ గుడి ప్రాంతంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న మంగళవారపుపేటకు చెందిన సేపేని సురేష్‌ను అరెస్టు చేసినట్టు ఎస్ఈబీ నార్త్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ పి.వి.రమణ తెలిపారు. అతని నుంచి 180 ఎంఎల్ 16 మద్యం బాటిల్స్‌ను స్వాధీనం చేసుకున్నట్టు ఆయన తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరి మృతి


ప్రమాదంలో మృతి చెందిన నారాయణరెడ్డి


బలభద్రపురంలో ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్సై బుజ్జిబాబు

కొత్తపల్లి: నాగులాపల్లి–రమణక్కపేట రహదారిలో ఆదివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం రమణక్కపేట గ్రామానికి చెందిన అనిశెట్టి నారాయణరెడ్డి (47) ఆదివారం తెల్లవారుజామున బహిర్భూమికి వెళ్లాడు. నాగులాపల్లి నుంచి రమణక్కపేట వైపు వెళ్తున్న కారు ప్రమాదవశాత్తు అతనిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నారాయణరెడ్డి తీవ్రంగా గాయపడగా చికిత్స నిమిత్తం పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలోనే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఎస్సై స్వామినాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

రోడ్డు ప్రమాదం వ్యక్తి మృతి

బిక్కవోలు: మండలంలోని రోడ్డు ప్రమాదంలో షేక్ మౌలాలి (28) మృతి చెందినట్లు ఎస్సై పి.బుజ్జిబాబు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ రంగంపేట మండలం ముకుందవరం గ్రామానికి చెందిన మౌలాలి కొమరిపాలెం గ్రామంలోని సూర్య మోడరన్ రైస్‌లో కూలిగా పనిచేస్తున్నాడు. ఎప్పటిలాగే పని ముగించుకుని శనివారం రాత్రి ఇంటికి వస్తుండంగా బలభద్రపురం గ్రామశివార్లలో మురళిమోహన్ గొడౌన్స్ వద్ద ఆగి ఉన్న లారీని వెనుక నుంచి అతడు ఢీ కొట్టడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. ఘటన స్థలాన్ని ఎస్సై బుజ్జిబాబు పరిశీలించి అనపర్తి సీహెచ్‌సీ తరలించి పోస్టు మార్టం చేశారు. మౌలాలి అన్నయ్య షేక్ లాల్ జానీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

అనుమానాస్పదంగా మహిళ మృతి

రౌతులపూడి: మండలంలోని గిడజాం గ్రామంలో మహిళ అనుమానాస్పద స్థితిలో ఆదివారం మృతి చెందింది. పోలీసుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన విజ్జపు సూర్యకళ (23) (టీడీపీ ఎంపీటీసీ) అనుమానాస్పద స్థితిలో మృతి చెందిందన్నారు. మృతురాలికి భర్త, కుమారుడు ఉన్నారన్నారు. ఆమె మృతికి పలువురు విచారం వ్యక్తం చేశారు. మృతురాలి సోదరుడు ఎస్.అగ్రహారం గ్రామానికి చెందిన మనోహర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రాజ్యాధికారమే లక్ష్యంగా..

- ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు
- ఉత్సాహంగా శెట్టిబలిజ వనభోజన మహోత్సవం


శెట్టిబలిజ వన భోజన మహోత్సవం ఐక్యత చాటుతున్న సంఘీయులు

ప్రకాశం నగర్: అన్ని బీసీ కులాలను కలుపుకొని రాజ్యాధికారం కోసం కృషి చేస్తామని ఉభయ రాష్ట్రాల శెట్టిబలిజ సంఘం కన్వీనర్, ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు అన్నారు. రాష్ట్ర శెట్టిబలిజ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక జేఎన్ రోడ్డులోని ప్రభు గార్డెన్స్‌లో కార్తిక వన సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ కుడుపూడి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల తరుపున పోరాడే కులం శెట్టిబలిజ కులమని అన్నారు. గతంలో బీసీ ।బి।లో ఉన్నప్పుడు గౌడ, శెట్టిబలిజ, యాత, ఈడిగ శ్రీశయన కులాలకు సమాన ఉద్యోగ అవకాశాలు ఉండేవని వివరించారు. అన్ని బీసీ కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేయడమే కాకుండా శెట్టి బలిజల కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఘనత ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. శెట్టిబలిజ సంక్షేమ సంఘం పటిష్టతకు, సంఘీయుల ఐక్యతకు కృషి చేస్తున్న కుడుపూడి సూర్యనారాయణరావుని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుబ్రహ్మణ్యం, ప్రధాన కార్యదర్శి సానబోయిన రామారావు తదితరులు అభినందించారు. ఎప్పుడూ అండగా ఉంటామని రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుబ్రహ్మణ్యం అన్నారు. కార్యనిర్వాహక అధ్యక్షుడు మేడిశెట్టి తాతబ్బాయి, గౌరవాధ్యక్షుడు దొమ్మేటి సుధాకర్, ఉపాధ్యక్షుడు అప్పారి జయప్రకాష్, కార్యదర్శి ఇళ్ల శివప్రసాద్, కోశాధికారి గుబ్బల తులసి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ వార్షికోత్సవం

రాజమహేంద్రవరం రూరల్: శాటిలైట్ సిటీ బీ బ్లాక్ పాతపేటలో గణపతి నాగబంధ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి ఆలయ 8వ వార్షికోత్సవం ఆదివారం వైభవంగా నిర్వహించారు. గుడి నిర్మాణ కర్త బత్తిన అప్పారావు ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. బొమ్ము శ్రీను,మీగడ గంగాధరరావు పాల్గొన్నారు.

సమసమాజ స్థాపకుడు 'ఆవంత్స'

అరసం జాతీయ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ


సమావేశంలో మాట్లాడుతున్న అరసం జాతీయ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ

పిఠాపురం: సమసమాజ స్థాపనకు 82 ఏళ్ల పాటు తన రచనల ద్వారా పాటుపడిన మహోన్నతుడు ఆవంత్స సోమసుందర్ అని అరసం జాతీయ అధ్యక్షుడు పెనుగొండ లక్ష్మీనారాయణ అన్నారు. ఆవంత్స సోమసుందర్ లిటరసీ ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం పిఠాపురం సూర్యరాయ విద్యానంద గ్రంథాలయంలో ఆవంత్స శత జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ నిబద్ధత గలిగిన రచయితగా సామాజికి మార్పు కోసం ఆవంత్స రచనలు చేసారన్నారు. మరో ముఖ్య అతిథి అరసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లూరి శివ ప్రసాద్ మాట్లాడుతూ మనిషిని నడిపించేది ఒకటి సైన్సు అయితే రెండోది సాహిత్యం అన్నారు. సాహిత్యం ద్వారా సామాజిక చైతన్యం తీసుకురావడంలో సోమసుందర్ ఎంతో కృషి చేసారన్నారు. సాహిత్యానికి, కళలకు నేటి యువత దూరమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. నేటి యువతరం సోమసుందర్‌ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు చెలికాని స్టాలిన్ పీఆర్ ప్రభుత్వ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ భరతలక్ష్మి, సహృదయ మిత్ర మండలి సభ్యులు పి.పావని, యువ రచయిత కిలారి గౌరీనాయుడు, రచయిత గౌరవ్, సోమసుందర్ లిటరసీ ట్రస్టు సభ్యులు డాక్టర్ గజరాజు సీతారామస్వామి, మేకా మన్మథరావు, ఆవంత్స విజయ శేషేంద్ర, శాతకర్ణి, గట్టి శ్రీకృష్ణదేవ రాయలు, మధునాపంతుల సత్యనారాయణమూర్తి, తటవర్తి సుబ్బారావు పాల్గొన్నారు.

క్లుప్తంగా

గోలింగేశ్వరునికి లక్షపత్రి పూజ



గోలింగేశ్వరస్వామికి లక్ష పత్రి పూజ చేస్తున్న వేద పండితులు

నిడదవోలు: కార్తిక మాసం సందర్భంగా పట్టణంలోని రాజరాజేశ్వరి సమేత గోలింగేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం 630వ లక్షపత్రి పూజను వైభవంగా నిర్వహించారు. పట్టణ నలుమూలల నుంచి భక్తులు తరలి వచ్చి స్వామివారికి విశేష పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకుడు శ్రీకాకుళపు వెంకటేశ్వరరావు, ఈఓ నామా సూర్యప్రకాశ రావు తదితరులు పాల్గొన్నారు.

నేడు సాగు భూములకు పట్టాల పంపిణీ

దేవరపల్లి: మండలంలోని వ్యవసాయ భూములకు పట్టాలు పంపిణీ చేస్తున్నట్టు తహసీల్దార్ ఎం.రామకృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో 2003కి ముందు ఇచ్చిన వ్యవసాయ పట్టాలను ప్రభుత్వ భూముల (22 ఎ) రిజిస్టర్ నుంచి తొలగించారని, ఈనాం భూము (చాకలి, వడ్రంగి, కుమ్మరి, కమ్మరి)లను ఫ్రీ హోల్డ్ చేశారని ఆయన చెప్పారు. అలాగే దేవరపల్లి పంచాయతీ పరిధిలోని అచ్చియపాలెంలో ఏర్పాటు చేసిన ఎస్సీ శ్మశానవాటిక స్థలాన్ని ప్రజలకు అప్పగిస్తున్నట్టు తెలిపారు. సోమవారం ఉదయం 10 గంటలకు స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు, ఇతర ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా లబ్ధిదారులకు పట్టాల పంపిణీ జరుగుతుందన్నారు.

ప్రభుత్వాసుపత్రిలో పౌష్టికాహారం పంపిణీ

నిడదవోలు రూరల్: రోటరీ క్లబ్ ఆఫ్ నిడదవోలు శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలోని 75 మంది రోగులకు, బాలింతలకు, గర్భిణులకు ఆదివారం పౌష్టికాహారం పంపిణీ చేశారు. క్లబ్ సభ్యులు పొన్నా సుబ్రహ్మణ్యశర్మ ఆర్థిక సహాయంతో పౌష్టికాహారం అందజేసినట్టు క్లబ్ అధ్యక్షుడు కీర్తి ఆంజనేయులు తెలిపారు. కార్యక్రమంలో రోటరీ అసిస్టెంట్ గవర్నర్ పోలదాసు శ్రీనివాసరావు, కార్యదర్శి గుంటుపల్లి శివకుమార్, సభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్, కాళ్ల రాంబాబు, గొన్నాబత్తుల రామారావు, ముంగంటి చిట్టిబాబు, చిక్కాల రాజా తదితరులు పాల్గొన్నారు.

యుద్ధభేరి మహాసభ కరపత్రాల ఆవిష్కరణ

ఉండ్రాజవరం: ఈనెల 30న విజయవాడలో నిర్వహించే మాదిగ, రెల్లి, డక్కలి ఉప కులాల యుద్ధభేరి మహాసభ కర పత్రాలను ఆదివారం ఆవిష్కరించారు. మండలంలోని కాల్దారి గ్రామంలో చెట్టే సుజనరావు మాదిగ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 ఏళ్లుగా వివిధ రాజకీయ పార్టీలు, కమిషన్ల రూపంలో మోసపోతున్న మాదిగలు ఈ యుద్ధభేరి మహసభలో గర్జించాలన్నారు. తమ డిమాండ్ల సాధనకు ఈనెల 30న తలపెట్టిన ఛలో విజయవాడ కార్యక్రమానికి అధిక సంఖ్యలో మాదిగ, రెల్లి, డక్కలి ఉప కులాల వారు తరలి రావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కె.రాజు, జి.మహేష్, నుతంగి రాము, ఎమ్మార్పీఎస్ మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పరస్పర సహకారంతో ముందుకు సాగాలి



వన సమారాధనలో మాట్లాడుతున్న మాకా శ్రీనివాసరావు

నల్లజర్ల: కాపు సోదరులందరూ పరస్పర సహకారంతో ముందుకు సాగాలని తాడేపల్లిగూడెం టౌన్ కాపు సంఘ అధ్యక్షుడు మాకా శ్రీనివాసరావు సూచించారు. నల్లజర్లలో ఆదివారం నిర్వహించిన కాపుల వన సమారాధనకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సంఘంలో వెనుకబడిన వారికి చేయూత అందించాలన్నారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు కందుల రవిశేఖర్, కార్యదర్శి బదిరెడ్డి నాగేశ్వరరావు, యర్రా రాధాకృష్ణ, చోడసాని బాపిరాజు, తలంశెట్టి మాధవరావు, రుద్రా శ్రీనివాస్, ప్రగడ వెంకటేశ్వరరావు, బదిరెడ్డి అగ్గిరాజు, ఉన్నమట్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మహిళల లలితా విష్ణు సహస్ర నామ పారాయణ

పెరవలి: కార్తిక మాసం సందర్భంగా మండలంలోని అన్నవరప్పాడు వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకూ మహిళలు లలితా, విష్ణు సహస్ర నామ పారాయణ చేశారు. రావుల పాలెంకు చెందిన మన్యం వెంకట నాగ సూర్య కుమారి బృందం ఈ పారాయణలో పాల్గొంది.

పేదల సంక్షేమం లక్ష్యంగా జగన్ పాలన



మహిళకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు

- నిడదవోలు ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు
- కానూరు అగ్రహారంలో గడప గడపకూ..

పెరవలి: పేదల సంక్షేమమే ధ్యేయంగా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం పాలన సాగిస్తోందని, అర్హత ఉంటే సంక్షేమ పథకాలు ఇంటికే నడుచుకుంటూ వస్తాయని నిడదవోలు ఎమ్మెల్యే జి. శ్రీనివాస్ నాయుడు పేర్కొన్నారు. మండలంలోని కానూరు అగ్రహారం గ్రామంలో ఆదివారం ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో కులమతాలు, పార్టీలకు, వర్గాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు. ఈ గ్రామంలో లబ్ధి పొందని గృహాలే లేదన్నారు. ప్రతి ఇంటికి రూ.50 వేల నుండి రూ.5 లక్షల వరకూ జగన్ ప్రభుత్వంలో లబ్ధి చేకూరిందన్నారు. గోదావరి వరదల వలన నష్టపోయిన అరటి రైతులకు కూడా తమ ప్రభుత్వంలో నష్ట పరిహారం అందించామన్నారు. గతంలో ఏ ప్రభుత్వం అరటి రైతులకు పరిహారాన్ని అందించలేదని ఎమ్మెల్యే గుర్తు చేశారు. గత ప్రభుత్వాలు కేవలం మాటలు మాత్రమే చెబితే ఈ ప్రభుత్వం చెప్పిన మాటలను నిలబెట్టుకుందన్నారు.

గత ప్రభుత్వాల్లో ఏ పని కావలసి వచ్చినా కార్యాలయాల్లో లంచం ఇవ్వనిదే పని జరిగేది కాదన్నారు. కానీ నేడు సచివాలయ వ్యవస్థ అందుబాటులోకి వచ్చాక నేరుగా వలంటీరే ఇంటికే వచ్చి పథకాలను అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్, వైఎస్సార్ సీపీ మండలశాఖ అధ్యక్షుడు వీరమళ్ళ సత్యనారాయణ, సర్పంచ్ దాసం వెంకన్న, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు దాసం బాపన్న (బుజ్జి) వివిధ శాఖల అధికారులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల్లో ముమ్మరంగా అభివృద్ధి పనులు

- గోపాలపురం ఎమ్మెల్యే వెంకట్రావు
- లక్ష్మీపురంలో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు



లక్ష్మీపురంలో రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

దేవరపల్లి: గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో ప్రస్తుతం ముమ్మరంగా పనులు జరుగుతున్నాయని గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో ఆదివారం ఆయన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. జెడ్పీ నిధులు రూ.1.10 లక్షలతో నిర్మించే సీసీ రోడ్లు, రూ.65 లక్షలతో నిర్మించే గ్రావెల్ రోడ్లకు ఆయన శంకుస్థాపన చేశారు. గడప గడపకూ నిధులు రూ.20 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు, ఉపాధి హామీ నిధులు రూ.30 లక్షలతో నిర్మించిన సిమెంట్ డ్రైన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలారి వెంకట్రావు మాట్లాడుతూ నియోజకవర్గంలో సంక్షేమం, అభివృద్ధి సమానంగా జరుగుతున్నాయన్నారు. అభివృద్ధి పనులు జరగడం లేదంటూ విపక్షాలు చేస్తున్న ఆరోపణల్లో నిజం లేదన్నారు. ప్రతి గ్రామంలో రూ.25 కోట్ల నుంచి రూ. 50 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులను పూర్తి చేశామని చెప్పారు. చిన్న పంచాయతీల్లో కూడా రూ.25 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేశామన్నారు. అలాగే ఒక్కొక్క పంచాయతీ పరిధిలో రూ. కోట్ల 30 నుంచి రూ.40 కోట్ల విలువైన సంక్షేమ పథకాలను అందించామన్నారు. ఒక్క దేవరపల్లి పంచాయతీలోనే రూ.200 కోట్ల విలువైన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. జెడ్పీ నిధులు రూ.1.75 కోట్లతో లక్ష్మీపురంలో రోడ్లు నిర్మిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ దోనెల్లి ధనలక్ష్మి, మాజీ సర్పంచ్ దోనెల్లి జానకీరాం, ఎంపీపీ కేవీకే దుర్గారావు, ఏఎంసీ చైర్మన్ గన్నమని జనార్దనరావు, జెడ్పీటీసీ సభ్యురాలు పొట్రు స్వర్ణలత, వైస్ ఎంపీపీ సాదే సుబ్బారావు, ఎంపీటీసీ సభ్యుడు కరుటూరి నిత్యానందం, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆరేటి సూర్యనారాయణ, మండల కన్వీనర్ కూచిపూడి సతీష్, ఉప సర్పంచ్ కొడవలి భాస్కరరావు, దేవరపల్లి, గౌరీపట్నం సొసైటీ అధ్యక్షులు కవల శ్రీనివాస్, గుత్తికొండ అచ్యుతరావు, పార్టీ మండల మహిళా విభాగం కన్వీనర్ కదలి హైమావతి తదితరులు పాల్గొన్నారు.

శివునికి వెండి జటాజూటం సమర్పణ



ఆలయ ఈవో రామయ్యకు వెండి జటా జూటాన్ని అందిస్తున్న ట్రస్టీ సభ్యులు

ఉండ్రాజవరం: మండలంలోని పాలంగి గ్రామంలో కొలువైన శ్రీరామలింగేశ్వరస్వామి వారికి 3.4 కిలోల వెండి జటాజూటాన్ని సమర్పించారు. కార్తిక మాసాన్ని పురస్కరించుకుని భక్తుల సహకారంతో ధర్మకర్తల మండలి సభ్యులు ఈ జటాజూటాన్ని తయారు చేయించినట్టు మండలి చైర్మన్ దొడ్డా సూర్యనారాయణ తెలిపారు. ధర్మకర్తల మండలి సభ్యులు ఆదివారం ఈ జటాజూటాన్ని దేవస్థానం ఈవో వైవీ రామయ్యకు అందజేశారు. కార్యక్రమంలో ట్రస్టీ సభ్యులతో పాటు ఎంపీపీ పాలాటి యల్లారేశ్వరి, సర్పంచ్ బొక్క శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీల్లో లోకేష్‌కు మూడో స్థానం



తాను వేసిన పోస్టర్‌తో తృతీయ విజేత జొన్నాడ లోకేష్

గోపాలపురం: జాతీయ స్థాయి పోటీల్లో మండలంలోని కొవ్వూరుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టెన్త్ విద్యార్థి జొన్నాడ లోకేష్ మూడో స్థానం సాధించాడు. ఇటీవల న్యూఢిల్లీలో నిర్వహించిన హ్యాబిటేషన్ ఆఫ్ మూన్ అండ్ అదర్ ప్లానెట్స్ 2047 అనే అంశంపై నిర్వహించిన పోస్టర్ ప్రెజెంటేషన్‌లో అతడీ ఘటత సాధించాడు. ఏరో నాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా సంస్థ 75వ వార్షికోత్సవం సందర్భంగా ఈ పోటీలను నిర్వహించారు. జాతీయ స్థాయిలో మూడో స్థానం సాధించిన లోకేష్‌కు రూ.20 వేల నగదు బహుమతి లభించిందని ఆ పాఠశాల హెచ్ఎం ఎ.మహేశ్వరరావు ఆదివారం ఇక్కడ తెలిపారు. లోకేష్‌ను అతడికి శిక్షణ ఇచ్చిన టీచర్ డి. శేషారత్నాన్ని ఎంఈఓ జి. శ్రీనివాస రావు, పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

కమ్యూనిటీ హాలుకు శంకుస్థాపన



అనంతపల్లిలో కమ్యూనిటీ హాలుకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వెంకట్రావు

నల్లజర్ల: మండలంలోని అనంతపల్లి ఎస్సీ ఏరియాలో ఎంపీ మార్గాని భరత్‌రామ్ నిధులు రూ.10 లక్షల వ్యయంతో నిర్మించే కమ్యూనిటీ హాలుకు గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు ఆదివారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో నల్లజర్ల సొసైటీ అధ్యక్షుడు కారుమంచి రమేష్, ద్వారకాతిరుమల ట్రస్టుబోర్డు మెంబర్ తొమ్మండ్రు రమేష్ , సర్పంచ్ కమలకుమారి, ఉప సర్పంచ్ కలం సత్యనారాయణ, ఎంపీటీసీ యడ్లపల్లి మార్త, నాయకులు బంక అప్పారావు, బళ్ళనాని, వీరమళ్ళ వెంకటేశ్వ రావు తదితరులు పాల్గొన్నారు.

రామాలయానికి శంకుస్థాపన



ముత్యాలవారిపాలెంలో రామాలయానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు

పెరవలి: మండలంలోని ముత్యాలవారిపాలెంలో రూ.5 లక్షలతో నిర్మించే రామాలయానికి ఆదివారం నిడదవోలు ఎమ్మెల్యే జి.శ్రీనివాస్ నాయుడు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమానికి ఈ గ్రామానికి వచ్చినపుడు గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు రామాలయానికి 15 రోజుల వ్యవధిలోనే నిధులు మంజూరు చేశామన్నారు. ఇలాంటి దైవ కార్యక్రమాల్లో తాను పాలుపంచుకోవడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్, సర్పంచ్ కేతా త్రిమూర్తులు, ఎంపీటీసీ సభ్యులు గండేపల్లి రామకృష్ణ, వేండ్ర శ్రీను, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

'అవంతి' ఆధ్వర్యంలో వైద్య శిబిరం

300 మందికి ఉచితంగా చికిత్స



వైద్య శిబిరంలో సేవలను పర్యవేక్షిస్తున్న అవంతి ఫౌండేషన్ ప్రాజెక్టు డైరెక్టర్ అల్లూరి కావ్య

కొవ్వూరు: స్థానిక అల్లూరి బాపినీడు హెల్త్ క్లినిక్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎన్టీఆర్ క్రీడా ప్రాంగణంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని అవంతి ఫౌండేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ అల్లూరి కావ్య ప్రారంభించారు. అవంతీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో ఆదిత్య విశ్వాస్.కె (జనరల్ మెడిసిన్), డాక్టర్ రోహిత్ జైన్ (ఎండీ, జనరల్ ఫిజీషియన్) లు సుమారు 300 మందికి వైద్య సేవలు అందించారు. అవసరమైన రోగులకు రక్త, బీపీ, షుగర్ పరీక్షలు చేశారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ నాయకుడు పరిమి హరిచరణ్, అవంతి సంస్థ డీజీఎం డి.రామకృష్ణ, ఏజీఎం వై.రామచంద్రం, సీనియర్ మేనేజర్ వి.అమ్మిరాజు చౌదరి, పర్సనల్ మేనేజర్ ఎస్.తాతాజీ వైద్య శిబిరం వద్ద ఏర్పాట్లను పర్యవేక్షించారు. కాగా డిసెంబర్ 10న పట్టణంలోని మెరక వీధి వాటర్ ట్యాంకు జంక్షన్ వద్ద ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు.

నేటి గోదావరి హారతికి ఏర్పాట్లు పూర్తి



ఆర్డీవో మల్లిబాబుకు ఆహ్వాన పత్రం అందిస్తున్న ఆనంద తీర్థాచార్య

కొవ్వూరు: కార్తిక మాసం సందర్భంగా స్థానిక గోష్పాద క్షేత్రంలో సోమవారం సాయంత్రం నిర్వహించే గోదావరి హారతికి ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయని కొవ్వూరు ఆర్డీవో ఎస్.మల్లిబాబు తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆధ్వర్యంలో ఈ ధార్మిక వేడుకను నిర్వహిస్తున్నారు. టీటీడీ దాస సాహిత్య ప్రాజెక్టు విశేషాధికారి పీఆర్ ఆనంద తీర్థాచార్య ఆదివారం ఆర్డీవోను ఆయన కార్యాలయంలో కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా గోదావరి హారతిని ప్రత్యక్షంగా పది వేల మంది భక్తులు వీక్షించేందుకు వీలుగా ఏర్పాట్లు చేస్తున్నామని ఆర్డీవో వెల్లడించారు. కార్యక్రమానికి హోం మంత్రి తానేటి వనిత, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సీహెచ్ వేణుగోపాలకృష్ణ, ఎంపీ మార్గాని భరత్‌రామ్, ఇతర ప్రజాప్రతినిధులు హాజరవుతారన్నారు. గోదావరి హారతితో పాటు నిర్వహించే అఖండ నామ సంకీర్తనలో భక్తులు పాల్గొనాలని ఆర్డీవో కోరారు.

ఇండియన్ బ్యాంక్

జోనల్ ఆఫీస్ రాజమండ్రి

డోర్ నెం.79-3-7, 3వ అంతస్తు, ఆర్‌టీసి కాంప్లెక్స్ (క్రోమా బిల్డింగ్), ఆరేటి ప్లాజా, రిలయన్స్ పెట్రోల్ బంక్ ఎదురుగా, రాజమండ్రి, తూ.గో.జిల్లా, ఆం.ప్ర.533101.
ఫోన్ నెం. : 0883-2439988 / 2477488, ఈ-మెయిల్ ఐడి : ZORAJAHMUNDRY@indianbank.co.in

అపెండిక్స్-IV-A (నిబంధన 8(6) అంశాలు చూడండి)

స్థిరాస్తులు విక్రయమునకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) & 6(2) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

[illegible] "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా తేది.21.12.2023 న [illegible]

జి.పి.రోడ్ బ్రాంచ్, భీమవరం

1) ఋణగ్రహీత & హామీదారు పేర్లు మరియు చిరునామా : [illegible] ... పశ్చిమ గోదావరి జిల్లా-534201.

తేది. 16.11.2023 నాటికి రావలసిన బకాయి మొత్తం : రూ.26,53,985/- [illegible] + భవిష్య వడ్డీ + వర్తించు ఛార్జీలు.

స్థిరాస్తుల వివరములు : ఆంధ్రప్రదేశ్-534201, పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం మండలం, భీమవరం మున్సిపాలిటీ, [illegible] వార్డు నెం.7, ... డోర్ నెం.9-10-4, ఆర్.ఎస్.నెం. 441/5 [illegible]

రిజర్వు ధర : రూ.20,82,000/-	ధరావత్తు మొత్తం : రూ.2,10,000/-	ఆస్తి ఐడి నెం. : IDIB066975342861

ఏలూరు బ్రాంచ్

2) ఋణగ్రహీత & హామీదారు పేర్లు మరియు చిరునామా : మెస్సర్స్ మెట్రో ఫుట్ ప్రింట్స్, [illegible] ... పశ్చిమ గోదావరి జిల్లా-534001.

తేది. 17-11-2023 నాటికి రావలసిన బకాయి మొత్తం : రూ.41,29,419/- [illegible] & భవిష్య వడ్డీ + వర్తించు ఛార్జీలు.

స్థిరాస్తుల వివరములు : ఏలూరు, [illegible] ... 1075 & 1081 లోని 88.46 చ.గ.ల విస్తీర్ణంలో గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్ & సెకండ్ ఫ్లోర్ లతో గల రెసిడెన్షియల్ బిల్డింగ్.

రిజర్వు ధర : రూ.26,50,000/-	ధరావత్తు మొత్తం : రూ.2,65,000/-	ఆస్తి ఐడి నెం. : IDIB009541717321

3) ఋణగ్రహీత & హామీదారు పేర్లు మరియు చిరునామా : [illegible] ... ఏలూరు మండలం, ఏలూరు.

తేది. 17.11.2023 నాటికి రావలసిన బకాయి మొత్తం : రూ.2,54,73,964/- [illegible] + భవిష్య వడ్డీ + వర్తించు ఛార్జీలు.

స్థిరాస్తుల వివరములు : షెడ్యూలు-ఎ : [illegible]

(ఆర్ ఎస్ నెం.59/1ఏ2, 59/2ఎ, ఆర్ ఎస్ నెం.59/1ఏ1 లలో మొత్తము 7260 చ.గ.లు లేదా ఎకరా. 1.50 సెంట్లు విస్తీర్ణం గల స్థలం.

రిజర్వు ధర : రూ.2,31,73,000/-	ధరావత్తు మొత్తం : రూ.23,20,000/-	ఆస్తి ఐడి నెం. : IDIB06076855207A

షెడ్యూలు-బి : [illegible]

(ప్లాట్ నెం.29 & 30 లలో మొత్తము 510 చ.గ.ల విస్తీర్ణం గల స్థలం అందుగల భవనం).

రిజర్వు ధర : రూ.92,62,000/-	ధరావత్తు మొత్తం : రూ.9,30,000/-	ఆస్తి ఐడి నెం. : IDIB06076855207B

పెదవేగి బ్రాంచ్

4) ఋణగ్రహీత & హామీదారు పేర్లు మరియు చిరునామా : [illegible] ... ఏలూరు జిల్లా-534006.

తేది. 14.11.2023 నాటికి రావలసిన బకాయి మొత్తం : రూ.24,35,721.12 పై [illegible] + భవిష్య వడ్డీ + వర్తించు ఛార్జీలు.

స్థిరాస్తుల వివరములు : [illegible]

రిజర్వు ధర : రూ.33,13,000/-	ధరావత్తు మొత్తం : రూ.3,32,000/-	ఆస్తి ఐడి నెం. : IDIB062087416111

తాడేపల్లిగూడెం బ్రాంచ్

5) ఋణగ్రహీత & హామీదారు పేర్లు మరియు చిరునామా : మెస్సర్స్ లక్ష్మి పూర్ణిమ ఆటో మొబైల్స్, [illegible] ... పశ్చిమ గోదావరి జిల్లా-534146.

తేది. 08.11.2023 నాటికి రావలసిన బకాయి మొత్తం : రూ.2,04,82,812/- [illegible] + భవిష్య వడ్డీ + వర్తించు ఛార్జీలు.

స్థిరాస్తుల వివరములు : [illegible]

రిజర్వు ధర : రూ.2,47,24,000/-	ధరావత్తు మొత్తం : రూ.24,72,400/-	ఆస్తి ఐడి నెం. : IDIB063225547560

* పైన తెలిపిన అన్ని ఆస్తులకు వర్తించును. ^ ఆస్తి/లు పై ఋణభారములు ఏవైనా ఉన్నచో : లేవు

బిడ్ పెంపుదల మొత్తం రూ.10,000/- లుగా నిర్ణయించబడినది.

ఇ-వేలం తేది & సమయం : 21-12-2023, ఉదయం గం.10.00 నుండి సాయంత్రం గం.04.00 ల వరకు

వేలం బిడ్ ఫారం మరియు నియమ నిబంధనల కొరకు మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ MSTC Ltd వారి వెబ్‌సైట్ (www.mstcecommerce.com/auction/home/ibapi) [illegible] MSTC Ltd [illegible] ibapiop@mstcecommerce.com [illegible] EMD [illegible] ibapifin@mstcecommerce.com [illegible]

ఆస్తి వివరాలు మరియు ఆస్తి యొక్క ఛాయాచిత్రం కోసం మరియు వేలం యొక్క నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://ibapi.in ను సందర్శించగలరు. ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరాల కోసం దయచేసి హెల్ప్‌లైన్ నెంబర్. 18001025026 మరియు 011-41106131 ను సంప్రదించండి.

https://ibapi.in మరియు www.mstcecommerce.com వెబ్‌సైట్‌లో ఆస్తి కోసం చూస్తున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు చూడగలరు.

తేది : 16.11.2023, ప్రదేశం : రాజమండ్రి — సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్, జోనల్ ఆఫీస్, రాజమండ్రి